# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : పొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 201 శనివారం 31 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



విలేకరులు కావలెను


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209

## మహిళల భద్రతకు మరింత కఠినంగా చట్టాలు

♦ కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, (ఆగష్టు 30) : పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. 'అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో

2లో

## సుప్రీంకోర్టుకు సీఎం రేవంత్

# బేషరతు క్షమాపణ



- ▶▶ న్యాయవ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది
- ▶▶ ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, (ఆగష్టు 30) : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విషయంలో తన కామెంట్లు న్యాయవ్యవస్థను ప్రశ్నించినట్టు ఆపాదించారని ఈ ట్వీట్‌లో వెల్లడించారు. వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. భారత న్యాయవ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన రేవంత్.. శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్లుగా కొందరు ఆపాదించారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల నాకు అపార

మిగతా 2లో

## శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

▶▶ శిరసు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోడీ



ముంబయి, (ఆగష్టు 30) : మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడించారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదు' అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఛత్రపతి శివాజీ

2లో



### నా లేఖలు

## బదులివ్వలేదు

### మోదీకి మరో లేఖ రాసిన దీదీ

న్యూఢిల్లీ, (ఆగష్టు 30) : కోల్‌కతాలోని జూనియన్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగానే కాకుండా, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రెండో లేఖ రాశారు. అత్యాచార, అత్యాచార-హత్య ఘటనలకు పాల్పడేవారిని శిక్షించేందుకు కఠిన చట్టం తీసుకురావాలని, నిర్దిష్ట కాలపరిమితితో కేసులు

2లో

## ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు



- ➤ 9 నెలలుగా అభివృద్ధి నిరోధక ఎజెండా
- ➤ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిలిపివేత
- ➤ ట్విట్టర్ వేదికగా హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్, (ఆగష్టు 30) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్లడం గర్హనీయమని విమర్శించారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ఠ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక అజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి కొత్త పనులను చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవని ఇప్పటికే తేలిపోగా, మంజూరైన పనులను పూర్తి చేసే కనీస నైతిక బాధ్యత కూడా లేదని పనుల రద్దుతో స్పష్టమైంది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద 33 జిల్లాల్లో మంజూరైన సుమారు రూ. 10 వేల కోట్ల విలువ చేసే 34,511 పనులను రద్దు చేయడమే

2లో

## పాకిస్థాన్‌తో నిరంతరం చర్చలు జరిపే కాలం

## ముగిసింది



న్యూఢిల్లీ, (ఆగష్టు 30) : సాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశానికి హాజరుకావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఇస్లామాబాద్ ఆహ్వానించిన నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో నిరంతర చర్చలు జరిపే కాలం ముగిసిందన్నారు. పాక్ ఎలా వ్యవహరిస్తే అందుకు తగిన విధంగా భారత్ సైతం బదులు ఇస్తుందని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఒక పుస్తకా విష్కరణ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 అధికరణ రద్దు ఒక ముగిసిన కథ అని అన్నారు.

2లో


## శ్రీపతి ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం



● రియాక్టర్ పేలడంతో భయంతో ప్రజల పరుగు

నల్లగొండ, (ఆగష్టు 30) : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద గల శ్రీపతి ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ల్యాబ్‌లో ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో భయంతో సిబ్బంది, చుట్టు పక్కల ప్రజలు భయంతో పరుగులు తీశారు. రియాక్టర్ పేలడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో పొగ దట్టంగా వ్యాపించింది. ఘటనపై సకాలంలో స్పందించిన చిట్యాల పోలిసులు .ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో హుటాహుటిన కంపెనీకి చేరుకొని ప్రమాద తీవ్రత పెరగకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా కంపెనీలోని కార్మికులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## రుణమాఫీ అమలులో విఫలం: అర్వింద్



నిజామాబాద్, (ఆగష్టు 30) : రైతు రుణమాఫీ అమలులో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ పేరుతో రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు. మొదటి హామీ అమలులోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ విలీనం కాదని స్పష్టంచేశారు. కనీసం సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి రొటేషన్ చక్రవర్తిలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు

2లో

## పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటి



- ♦ వారికి తక్షణమే పరిహారం చెల్లించాలి
- ♦ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్, (ఆగష్టు 30) : సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటని అధికారులను మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. నోటీసులు లేకుండా ఎలా కూలుస్తారని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'డబ్బు ఉన్న వాళ్లకు ఎన్ని నోటీసులైనా ఇస్తారు కదా? దివ్యాంగులకు సంబంధించిన ఇళ్లను ఎందుకు కూల్చారు.. వాళ్లపై మీ ప్రతాపమా? పేదలు, ధనికులకు న్యాయం ఒకవిధంగా ఉండదా? ఇదేనా కాంగ్రెస్ మార్పు

మిగతా 2లో...

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## ఉద్యోగులకు లేని పెన్షన్..పాలకులకు ఎందుకు?

మోడీ పదేళ్లుగా ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు మేలు కలిగింది అని చెప్పడానికి దాఖలాలు లేవు. ప్రధానంగా మధ్య తరగతి ప్రజలను దారుణంగా పీల్చి పిప్పి చేస్తున్నారు. రకరకాల పన్నులు, జిఎస్టీలతో వారి ఆర్థక మూలాలను దెబ్బతీస్తున్నారు. దీనిపై చర్చించడానికి వేదిక లేకుండా పోయింది. జిఎస్టీ బాదుడంతా కేవలం పెద్దల కోసమే తప్ప... సామాన్యులకు కాదని బొంకుతున్నారు. అద్భుతమైన, అందమైన మాటలతో గత పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నా..చర్చించేవారు లేకుండా పోయారు. ఈ క్రమంలో ఉద్యోగులకు పెన్షన్ స్కీమ్ అన్నది ఎండమావలాగా మారింది. జీవితాంతం ప్రభుత్వ ఉద్యోగులుగా చేసి, రిటైర్‌మెంట్ అయిన వారికి పెన్షన్ ఉండదు. కానీ రాజకీయ నాయకులకు మాత్రం లక్షల్లో జీతాలు పెన్షన్లు అందుతున్నాయి. కేంద్రంలో ఎంపిలకు లక్షల్లో జీతాలు..పెన్న్లు ఉన్నాయి. రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో కూడా అదే విధంగా జీతాలు పెన్షన్లు ఉన్నాయి. వారు మాత్రం చట్టాలు చేసుకుని వేలకోట్ల ప్రజాధనం తమ అవసరాలకు ఉ పయోగించుకుంటున్నారు. లక్షల కోట్ల పన్నులు వసూళ్లు అవుతున్నా.. ప్రజల అవసరాలు గుర్తించి ఖర్చు చేయడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, పెన్షన్లు అవసరా అన్నది గుర్తించడం లేదు. ప్రజలే ఈ విషయంలో నిలదీయాల్సిన అవసరం ఉంది. ఉద్యోగులకు లేని పెన్షన్లు రాజకీయ నేతలకు అవసరామ అన్నది చర్చించాలి. ఉద్యోగులు కానివారికి పెన్షన్లు ఇవ్వడం అనుచితంగా గుర్తించాలి. రాజకీయమంటే కేవంల ప్రజలకు సేవ చేయడం తప్ప మరోటి కాదు. ఈ విషయంలో దేశంలో మేధావులు చర్చించాలి. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇకపోతే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ అనేది నాటి వాజ్‌పేయి సర్కారు హయాంలో పురుడు పోసుకుంది. ఇప్పుడు ప్రజల పట్ల ప్రేమ ఒలకబోస్తున్న కాంగ్రెస్ దానని అమలు చేసింది. నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో అమల్లోకొచ్చింది. సైనిక రంగ ఉద్యోగులు మినహా 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన వారిని కేంద్రం ఎన్‌పిస్‌లోకి చేర్చింది. అప్పటి నుంచి ఉద్యోగులు ఒపిఎస్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్యనే రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఒపిఎస్‌కు వెళ్లాయి. దాంతో కేంద్రంతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డాయి. కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి సోమనాథన్ నేతృత్వంలో గతేడాది మోడీ సర్కారు కమిటీ వేయగా, అది యుపిఎస్‌ను సిఫారసు చేసింది. ఆ నివేదికకు మోడీ సర్కారు పచ్చజెండా ఊపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న వైసిపి ప్రభుత్వం మాట తప్పి జిపిఎస్ పేరిట విన్యాసాలు చేసింది. అందుకే మొన్నటి ఎన్నికల్లో సిపిఎస్ రద్దు ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చింది. దీంతో వైకాపా ప్రభుత్వం మాట తప్పినందుకు మూల్యం చెల్లించు కుంది. టిడిపి ప్రభుత్వం సైతం సిపిఎస్ రద్దు అనకుండా ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పెన్షన్ స్కీం తెస్తామంది. కేంద్రం ప్రతిపాదించిన యుపిఎస్‌పై టిడిపి కూటమి ప్రభుత్వం మౌనం దాల్చింది. ఇదీ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో, పాలనలో జీవితాంతం సేవ చేసే ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి. వారిని బానిసలుగా చూస్తూ..వెట్టి చేయించుకుని ముష్టి విదిల్చి పంపాలన్న ఎత్తగడగానే పాలన సాగుతోంది. ఉద్యోగ నియామకలు ఎలాగూ లేవు. ఉన్న ఉద్యోగుకలు కాస్తా పెనషన్ ఎత్తేసి రెండు దశాబ్దాలు అవుతున్నా పట్టించుకోవడం లేదు. సిపిఎస్, రిక్రూట్‌మెంట్ నిలిపివేత, కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ అనేవి ప్రపంచబ్యాంక్ ఆదేశిత, నయా ఉదారవాద విధానాలు. వాటి అడుగు జాడల్లో నడిచే ప్రభుత్వాలకు ఆ విధానాలే శిలాశాసనాలు. ఉద్యోగులకు పెన్షన్ అనేది భిక్ష కాదు, హక్కుగా గుర్తించాలి. ఐదేళ్లు పాలించే వారికే పెన్షన్ ఉంటే 30 ఏళ్లపాటు ఉద్యోగాలు చేస్తున్నవారికి తప్పకుండా పెన్షన్ ఉండాల్సిందే. ఈ తత్వాన్ని పాలకులు అంగీకరించి తీరాలి. ప్రభుత్వాల మెడలు వంచేందుకు ఉద్యోగులు సమైక్యంగా ఉద్యమించాలి. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రస్తుతం ఉన్న నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పిఎస్) స్థానంలో యూన్గిడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్)ను తెస్తూ నరేంద్ర మోడీ కేబినెట్ ఇటీవల తీసుకున్న నిర్ణయం మరో ఎన్నికల జిమ్మిక్కు కాక మరోటి కాదు. ఎందుకంటే మోడీ ఏ పనిచేసినా నిజాయితీ ఉండడం లేదని గుర్తించాలి. ఈ ఏడాదిలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోల గట్టెక్కేందుకు ఉద్యోగులకు వేస్తున్న ఎరగా గుర్తించాలి. హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడగా మహారాష్ట్ర ఎన్నికలూ ఇప్పుడే ఉన్నాయి. ఈ సంవత్సరంలోనే ఢిల్లీ, జార్ఖండ్ ఎన్నికలు కూడా రాబోతున్నాయి.. రెండు దశాబ్దాల నుంచి ఎన్‌పిఎస్‌కు నిరసగా ఉద్యోగులు ఆందోళనలు చేస్తుండగా, పదేళ్లుగా కేంద్రంలో తామే అధికారం వెలగబెడుతూ, హఠాత్తుగా పెన్షన్ అంశం మోడీ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చిందంటేనే దాని ఎత్తుగడ ఏమిటో తెలియని అమాయకలుఉ కాదు ప్రజలని గుర్తించాలి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పట్ల ఉద్యోగుల్లో వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో సీట్లు తగ్గాయి. అందుకే వారిని ఎలాగైనా మచ్చిక చేసుకునేందుకు పన్నిన పన్నాగంగా అర్థమైపోతుంది. ఇంత డ్రామాకూ ఒడిగట్టి మోడీ సర్కారు ఉద్యోగులకు కొత్తగా ఒరగబెట్టిందేమీా లేదు. ఎన్‌పిఎస్‌లో ఉద్యోగులు తప్పనిసరిగా తమ కంట్రిబ్యూషన్ చెల్లించాలి. చందా లేకుండా పాత పెన్షన్ స్కీం (ఒపిఎస్) ఉద్యోగుల ప్రధాన డిమాండ్. ఆ మౌలిక అంశాన్ని అంటుకోలేదు మోడీ సంకీర్ణ ప్రభుత్వం.

## నా లేఖలు బదులివ్వలేదు.. మోదీకి మరో లేఖ రాసిన దీదీ

పరిష్కరించేలా చట్టం ఉండాలని మరోసారి తన లేఖలో కోరారు. "అత్యంత సున్నితమైన ఈ అంశంపై ఆగస్టు 22న తాను రాసిన లేఖకు మీ నుంచి సమాధానం రాలేదు" అని మోదీకి రాసిన లేఖలో ఆమె పేర్కొన్నారు. అయితే, మహిళా సంక్షేమ శాఖ నుంచి సమాధానం వచ్చినప్పటికీ సమస్య తీవ్రత దృష్ట్యా ఆ సమాధానం సరిపోదని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రత్యేక POCSO కోర్టులను ఆమోదించిందని, రాష్ట్ర వ్యాప్తంగా 88 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యే కోర్టులు, 62 పోక్సో కోర్టులు ఉన్నాయని, ఇవన్నీ పూర్తి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడుస్తాయని మమత తన లేఖలో ప్రధాని దృష్టికి తెచ్చారు. 'కేసుల మానిటరింగ్, డిస్పోజల్ అనేది పూర్తిగా కోర్టుల చేతుల్లో ఉండాలి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, రిటైర్డ్ జ్యూడిషయల్ అధికారులను మాత్రమే ఎఫ్‌టీఎస్‌సీలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా నియమించాలి. అయితే, అయితే కేసుల సెక్యూరిటీ దృష్ట్యా శాశ్వత జ్యుడిషియల్ అధికారులు అవసరమని హైకోర్టు అభిప్రాయపడుతోంది. దీనిపై భారత ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆదృష్ట్యా మీరు చొరవ తీసుకోవడం తప్పనిసరి" అని మమతా బెనర్జీ తన తాజా లేఖలో పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో హెల్ప్‌లైన్ నంబర్లు 112, 1098 సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని, దీనికి అదనంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కూడా విస్తృతంగా వినియోగంలో ఉ ందని మమత ఆ లేఖలో పేర్కొన్నారు. ఈనేపథ్యంలోఅత్యాచార, అత్యాచార-హత్య ఘటనలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేందుకు చట్టం తీసుకురావాలని,నిర్దిష్ట కాలపరిమితితో కేసులు పరిష్కరించేలా చట్టం ఉండాలని ప్రధానికి సూచించారు. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

## పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటి

పాలన? బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. లేదంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తాను. దీనిపై మానవ హక్కుల సంఘం సుమోటోగా కేసు నమోదు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. రష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిన్న మహబూబ్‌నగర్ మున్సిపల్ అధికారులు ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను కూల్చివేసిన ఘటనపై ఆయన స్పందించారు. దివ్యాంగులు అని చూడకుండా వారి ఇండ్లను కూల్చడమంటే ఈ ప్రభుత్వానికి మానవత్వం అనేది లేదని తెలిసిపోయిందన్నారు.దివ్యాంగులు నివసిస్తున్న కాలనీలో అర్ధరాత్రి 400 మంది పోలీసులతో వెళ్లి వారిని బయటకి లాగేసి ఇళ్లను కూల్చడం బాధాకరం. నిన్న జరిగిన సంఘటనను మీడియా సరిగ్గా చూపిస్తే దివ్యాంగుల పట్ల భారతదేశంలో ఇట్లా జరుగుతుందా అని మన దేశానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. అలాగే సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులకు శ్రీనివాస్ గౌడ్ అల్పాహారం అందజేశారు. బాధితుల పక్షాన పోరాడుతామని హామీనిచ్చారు. కాగా, హైదరా బాద్‌లో హైడ్రా తరహాలో పాలమూరులో కూడా అధికారులు కట్టడాలను నేలమట్టం చేస్తున్నారు. ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను గురువారం తెల్లవారుజామున కూల్చివేశారు. భారీ బందోబస్తుతో రాత్రి 2 నుంచి 3 గంటల సమయంలో హఠాత్తుగా బుల్డోజర్లతో వచ్చిన అధికారులు.. పేదలు నిద్రిస్తుండగానే బయట నుంచి గోడలను నేలమట్టం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తుండగానే సుమారు 75 ఇండ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే.

## మహిళల భద్రతకు మరింత కఠినంగా చట్టాలు

మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది' అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వామ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిదని చెప్పారు. 'స్వాతంత్యం తర్వాత.. ఈ దేశ అభివృద్ధిలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. కానీ ఇప్పుడు ఈ పరిస్థితిలో అనూహ్య మార్పు వస్తోంది. దేశ భద్రతా బలగాల్లో మహిళల పాత్ర పెరుగుతుండటమే అందుకు నిదర్శనం' అని తెలిపారు. కొన్ని రోజుల క్రితం బెంగాల్‌లోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అఘాయిత్యం జరిగింది. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేసింది. దీనిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జి రాజీనామా చేయాలని విపక్షాలు, పలు సంఘాలు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తంచేస్తున్నాయి. ఈనేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అత్యాచారాల నిరోధకానికి కొత్త బిల్లు తీసుకురాబోతోంది. కఠిన నిబంధనలతో రూపొందిస్తున్న ఈ బిల్లు ప్రకారం దోషులుగా తేలిన వ్యక్తులకు మరణ దండన విధించే అవకాశం ఉంటుందని శాసనసభ వ్యవహారాల మంత్రి సోవన్‌దేబ్ ఛటోపాధ్యాయ్ వెల్లడించారు. బిల్లును సభలో సమగ్రంగా చర్చించి ఆమోదించడం కోసం సెప్టెంబరు 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ తెలిపారు.

## ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు

దీనికి నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ వివరాలను బయటపెట్టిందంటూ ఎక్స్ వేదికగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మంజూరైన అనేక పనులను నిలిపివేయడంతో పాటు, ఇప్పటికే ప్రారంభమైన అనేక పనులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగించొద్దని మధ్యంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాదాపు పూర్తి కావొస్తున్న ప్రాజెక్టులకు సైతం బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. దీంతో రాష్ట్రంలోని దాదాపు ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల తదితర శాఖలపరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన పక్రియకు ఆటంకం కలిగింది. దీంతో ఎంతో మంది ఉపాధి కూడా కోల్పోతున్నారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి నిరోధకులుగా ముఖ్యమంత్రి వ్యవరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గాలకు కేటాయించిన ఎస్డీఎఫ్ నిధులను ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. అయితే ఈ నిధుల నుండే మార్చి నెలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మంజూరు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు ఇచ్చి తన కురచ బుద్ధిని, పక్షపాత ధోరణిని చూపింది. కాంగ్రెస్ పార్టీ గెలవని నియోజకవర్గాలపై కక్షతో ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించకపోవడం దుర్మార్గం అని అన్నారు. నిధులు కేటాయించకపోగా పురోగతిలో ఉన్న పపనులకు సైతం నిధులు నిలిపివేయడం మరో దుర్మార్గం. ఇప్పటివరకు రద్దు చేసిన ఎస్డీఎఫ్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో ఒక సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదు. జిల్లా కలెక్టర్లు, అధికారులు సైతం రద్దు చేసిన పనులకు సంబంధించి ఎలాంటి సమీక్షా జరపలేదు. కనీసం పురోగతిలో ఉన్న పనుల నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడంలో విఫలమయ్యారు. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ. ఈ పక్రియలో ప్రజల అవసరాలు మారవు. మారేది కేవలం ప్రభుత్వాలు మాత్రమే. గత ప్రభుత్వ ఆనవాలు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తన అనాలోచిత చర్యలతో తన ఆనవాలునే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థ పూరిత రాజకీయాలు చేయడం పక్కనపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలి. గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అవి ప్రజల అవసరాల కోసమే కాబట్టి ఆ పనులను పూర్తి చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గతేడాది డిసెంబరు 4న నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని, అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా, తొమ్మిది నెలలు కూడా పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్రప్రభుత్వానికి ప్రచారం మీద ఉన్న దృష్టి, నాణ్యత మీద లేదని దుయ్యబట్టాయి.

## రుణమాఫీ అమలులో విఫలం: అర్వింద్

రుణమాఫీ కోసం ఎదురు చూస్తే.. కనీసం సగం మందికి కూడా చేయలేదని విమర్శించారు. జిల్లాలో రైతు రుణమాఫీ కేవలం 30 శాతం మాత్రమే జరిగిందని వివరించారు. గత పాలకులకు, రేవంత్ రెడ్డికి తేడా లేదన్నారు. ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని సూచించారు. పనికిమాలిన కండిషన్లు పెట్టి రైతులను దగా చేశారని మండిపడ్డారు.

## పాకిస్థాన్‌తో నిరంతరం చర్చలు జరిపే కాలం ముగిసింది


**బంగ్లా, మాల్దీవులతో సవాళ్లపై..**

పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, మాల్దీవులతో మారుతున్న సంబంధాలపై మాట్లాడుతూ, ప్రపంచంలోని ఏ దేశాన్ని చూసినా పొరుగుదేశాలతో చిక్కుముడులు కనిపిస్తాయని, పొరుగుదేశాలతో సమస్యలు లేని దేశమంటూ ఏదీ కనిపించదని అన్నారు. ఇది పొరుగుదేశాల సహజ స్వభామని అన్నారు. పరస్పర సహాయ, సహకారాలు అందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారుతో ప్రధాన మంత్రి మోదీ ఇటీవల మాట్లాడారని, అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రతకు యూనస్ హామీ ఇచ్చారని జైశంకర్ చెప్పారు. మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మయిజ్జు హయాంలో మాల్దీవులతో సంబంధాల గురించి మాట్లాడుతూ, వారి విధానంలో నిలకడ లేకపోవడం, ఒడిదుడుకులు వంటివి ఉన్నా ఆ దేశంతో ఇండియా లోతైన సంబంధాలు కొనసాగిస్తుం దన్నారు. చైనా అనుకూలవాదిగా మయిజ్జుకు పేరుడంతో ఇటీవల కాలంలో ఇండియా-మాల్దీవుల మధ్య సంబంధాల్లో ఒకింత ఇబ్బందులు తలెత్తాయి. అయితే, భారత్ తమకు అత్యంత కీలక భాగస్వామి అని ఇటీవల జైశంకర్ మాల్దీవుల పర్యటన సందర్భంగా మయిజ్జు స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టుకు సిఎం రేవంత్ బేషరతు క్షమాపణ

గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎన్నటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. 'ముఖ్యమంత్రి ప్రకటనలను ఈ రోజు పత్రికల్లో చదివాం. బాధ్యతా యుతమైన ముఖ్యమంత్రి చేయాల్సిన వ్యాఖ్యలేనా అవి? మేం రాజకీయ పార్టీలను సంప్రదించో.. లేక రాజకీయాంశాల ఆధారంగానో ఉత్తర్వులి స్తామా?' అని ధర్మాసనం తీవ్రంగా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై తాజాగా స్పష్టతనిచ్చారు.

## ఎమర్జెన్సీ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలి




**కరీంనగర్ జిల్లా ఆగస్టు 30 :** ఎంపి కంగనా రనౌత్ దర్శకత్వం వహించి నిర్మించిన ఎమర్జెన్సీ సినిమా సిక్కుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సర్దార్ దన్నసింగ్ ఆధ్వర్యంలో ఏసిపి నరేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దన్నసింగ్ మాట్లాడుతూ ఈ సినిమాలో సిక్కుల చరిత్రను తప్పుగా చూపించడమే కాకుండా సిక్కులను తీవ్రవాదులుగా మరియు విభజన వాదులుగా చూపించారని అనేక సిక్కు వ్యతిరేక దృశ్యాలు ఉన్నాయని వెంటనే ఈ సినిమా బ్యాన్ చేయాల్సిందిగా ఏసీపీని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, కిషన్ సింగ్, ఆమేర్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్





క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.. సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం పరేడ్ మైదానంలో ట్రైనీ కానిస్టేబుళ్ల రెండు రోజుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలకు ముఖ్యతిధిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఆనంతరం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. గాలిబుడగలను ఎగురవేశారు. వాలీబాల్, క్రికెట్ పోటీలలో క్రీడాకారులతో కలసి పోలీస్ కమిషనర్ పాల్గొని అడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... డెబ్బై శాతం శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 263 మంది సివిల్ %డ% ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లను అభినందించారు. పోలీస్ శిక్షణలో భాగంగా నిత్యం ఇండోర్, అవుట్ డోర్ శిక్షణలో నిమగ్నమై వున్న సిబ్బందికి మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని, ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడాకారులు టిమ్ స్పూర్తితో ముందుకు సాగుతూ ప్రతిభ కనబర్చాలని అన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిటిసీ ప్రిన్సిపల్/ అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ , ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏ సి పి రవి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ అప్పాలనాయుడు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# దోమల వ్యాప్తి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** దోమల వ్యాప్తి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలతో పాటు చుట్టుపక్కల పారిశుధ్యం ఫీవర్ సర్వే చేయాలిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రై డే కార్యక్రమం పకడ్బందీ గా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టు దిట్టమైనచర్యలు తీసుకోవాలని మున్సిపల్. పంచాయతీ అధికారులను ఆదేశించారు. నేడు శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేయబడుతున్న కార్యక్రమాలు పారిశుద్ధ కార్యక్రమాలు. వివిధ గ్రామాలలో వచ్చిన ప్రాంతాలు ప్రాథమిక ఆరోగ్య తనఖీచేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో4,11 వార్డులు. మదనాపూర్ మండలంలో గోపన్ పేట. ప్రాథమిక సబ్ సెంటర్. నర్సింయపల్లి. మదనాపూర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోట మండలం నాటెవల్లి గ్రామ పంచాయతీలో పర్యటంచారు. జ్వరం వచ్చిన ప్రాంతాలలో పారిశుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# సోమన్న భౌతిక దేహానికి నివాళులర్పించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్




**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:** దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండాకు చెందిన గుగులోతు సోమన్న ఆర్థిక ఇబ్బందులతో మరణించగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ శుక్రవారం వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉప్పుల అనిల్ కుమార్ మండల యూత్ అధ్యక్షుడు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సర్జన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు దంజు,మాజి సర్పంచ్ వీరేష్,జాటోత్ నవీన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ వీరన్న,హరిలాల్,బాలు,లకావత్ కిషన్,చందు,మల్లేష్,దేవ్ సింగ్,రవి,నూకల యాదగిరి,మండల సీనియర్ నాయకులు రెడ్డి రాజుల రమేష్,తోటకూరి రమేష్,పత్తేపురం శేఖర్,ఉప్పుల ప్రకాష్,తదితరులున్నారు.

# తిరుపతి జిల్లా సైబర్ క్రైమ్ పోలీసు వారి విజ్ఞప్తి

**తిరుపతి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు ఆగస్టు 30 :** మీ పేరు పైన గానీ లేదా మీ కుమారుడు/కుమార్తె పేరు పైన గాని ఒక పార్సెల్ వచ్చిందని, అందులో ఒక లాప్టాప్ మరియు మాదక ద్రవ్యాలకు సంబంధించిన కొకైన్, డ్రగ్స్ ఉన్నట్లుగా గుర్తించామని ముంబై కస్టమ్స్ డిపార్ట్మెంట్ నుంచి పోలీస్ యూనిఫామ్ ధరించిన ఒక అపరిచిత వ్యక్తి నుంచి మీకు వీడియో కాల్ గాని లేదా నార్మల్ కాల్ గాని చేసి మిమ్మల్ని భయపెడతారు. వెంటనే ఈ కేసు నుంచి బయటపడాలంటే తాము చెప్పిన అకౌంట్ కి %=০%.50,000/- ట్రాన్స్ఫర్ చేయాలని, ఎంక్వైరీ పూర్తయిన తర్వాత ఈ మొత్తాన్ని తిరిగి మీ అకౌంట్ కి పంపిస్తామని చెప్పి మభ్యపెడతారు.

# వైభవంగా వెండి కవచ అలంకరణ మహోత్సవం



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** కొత్తకోట పట్టణం లోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవీ మాత సహిత శ్రీ లక్ష్మీ , శ్రీ సరస్వతీ మాత అమ్మవార్లకు శ్రావణ మాసం చివర శుక్రవారం సందర్భంగా వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి గుంత మౌనిక మల్లేష్ , కొత్తకోట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ గుంత సురేష్ , ఆర్యవైశ్య మండల మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కొండ స్వప్న శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో దేవాతా మూర్తులకు వెండి చీరలను అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రోజు ఉదయం ప్రాతః కాల సమయం లోనే ముగ్గురు అమ్మవార్లకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేఖాలు నిర్వహించి , దాదాపు 20 కేజీల వెండితో స్వర్ణకారులచే చేయించిన ముగ్గురు అమ్మవార్ల వెండి కవచాలను ఆలయం వరకు శోభయాత్రగా తీసుకుని వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు , హెూమాలు నిర్వహించి అమ్మవార్లకు అలంకరించడం , అమ్మవారికి యెంతో ప్రీతిపాత్రమైన అరుదుగా లభించే కదంభ పుష్పాలు , కలువ పూలచే అలంకరించి పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ప్రత్యేక ఆకర్షణగా అష్టలక్ష్మీ మండపాల అలంకరణ నేటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చినవారు వాసవీ మాత సహిత , అష్టలక్ష్మీ మండపాలను రకరకాల పుష్పాల చేత అలంకరణ అందరినీ ఆకట్టుకోవడం తో ప్రత్యేకత ఏర్పడింది ఈ మండపాల అలంకరణ దాతలు విశ్వనాథం లక్ష్మీ వేంకటరమణ గారు ముందుండి ఏర్పాట్లను చూసుకున్నారు.కార్యక్రమంలో అమ్మవారి వెండి చీరలను సహకరించిన దాతలను సన్మానించి అమ్మవారి ఆశీర్వాదములతో పాటు ప్రసాదం అందజేయడం జరిగింది .నేటి పూజా కార్యక్రమాలు అన్నదాతలుగా మరియు అల్పాహార దాతలుగా మెడిశెట్టి జ్యోతి శ్రీనివాసులు , గుంత సహన సురేష్ గారు ఏర్పాటు చేశారు.ఇట్టి పూజా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీమతి కవిత గారు పాల్గొని అమ్మవారు ఆశీర్వాదం తీసుకున్నారు పూజా కార్యక్రమాలలో పట్టణ ఆలయ కమిటీ సభ్యులు గుంత మల్లేష్ , విశ్వనాథం గంగాధర్ , భీమ బాలకృష్ణ , కండే నరేష్ , అర్థం అనిత తదితర మహిళలు పాల్గొన్నారు.

# పామీరెడ్డిపల్లి లో శ్రీరాముడు గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన... మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి దంపతులు





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముడు గుడి నిర్మాణానికి మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి దంపతులు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం దగ్గర స్థలం లేనందువలన రోడ్డు దగ్గర ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర శ్రీరాముడు గుడి నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. దాతల సహకారంతో శ్రీరాముడు గుడి నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు మరియు భక్తులు గ్రామ ప్రజలు గుడి నిర్మాణానికి అందరూ సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# పామిరెడ్డిపల్లి మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

## -ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25000 తక్షణ సహాయం





**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ ఇద్దరు యువకులు బుధవారం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శుక్రవారం బాధిత కుటుంబాలను వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శించారు. పిల్లల చదువులు, ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇంటి కేటాయింపుల్లో రెండు కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్న ఎమ్మెల్యే ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు తాను ఎల్లవేళలాఅండగా ఉంటానని ఆదేరువు కోల్పోయిన ఆకుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మొదటగా మృతి చెందిన యువకుడు శ్రీపురంచందు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించే వారి తల్లిదండ్రులను ఓదార్చి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.25000 అందించారు. అనంతరం మరో యువకుడు కావలి అశోక్ కుటుంబ సభ్యలను పరామర్శించిన ఎమ్మెల్యే కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని... ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యులకు రూ .25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద ఆయన అందించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు తప్పదు

## భాధ్యతగా వ్యవహరించి మీరు క్షేమంగా ఉండి.. ఎదుటి వారి ప్రాణం కాపాడండి..

తిరుపతి జిల్లా: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 23 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ. 10,000/- ల చొప్పున మొత్తం రూ. 2,30,000/- ల జరిమానా. ఇందులో 6 మంది డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్షను విధించిన 4వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి గౌరవ జడ్జిగ్రంధి శ్రీనివాస్. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేశారు. సుమారు 23 మందిపై కేసులు నమోదు చేశారు ఇందులో పట్టుపడిన ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి వారు ముందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 23 మందికి మొత్తం 2,30,000/- జరిమానావిధించారు. పట్టుపడిన వారిలో ఆరు మంది డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా విధిస్తూ తీర్పు చెప్పినారు. కోర్టు ప్రాంగణం ముందు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికి జరిమానా తో పాటు 2 రోజులు జైలు శిక్ష విధించారు. అధిక మోతాదులో పదేపదే మద్యం సేవించిన నలుగురు డ్రైవర్లకు 3 రోజుల జైలు శిక్షగా తీర్పు చెప్పినారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్.,అభినందించారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా

## - ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి
## - సాయిగణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి సిఫారసు చెక్కుల పంపిణీ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా సాధ్యమవుతుందని ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినాథబాబు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు అందని చెక్కులను సైతం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని లబ్దిదారులకు వాటిని అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. మంత్రి పొంగులేటి చొరవతో రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు ముందస్తుగా ఎల్ వో సీ లను కూడా మంజూరు అవుతున్నాయన్నారు. 55 మంది లబ్దిదారులకు సుమారు రూ. 22 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వీరారెడ్డి, బోడా వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, దండ్యాల బాబు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, అంబేద్కర్, రానేరు మురళి, వెంకట నారాయణ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సుజాత నగర్ మండలంలో ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

## - కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాలు
## - ఎంపీ సమక్షంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక
## - అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని అభయం





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సర్వారం, రాఘవపురం, సింగభూపాలెం, సుజాత నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. రాఘవపురం, మాల బంజర గ్రామాల నుంచి బీఆర్ఎస్, ఇతర పార్టీల 50 కుటుంబాల వారు, సింగభూపాలెం గ్రామం నుంచి 50 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి.. ఎంపీ రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అందరికీ అండగా ఉంటానని అభయం ఇచ్చారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఇటు సింగరేణి, కేంద్రియ పరిశ్రమలు ఉన్న%శీ%దున ఎయిర్ పోర్టు నిర్మాణ ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఇప్పటికే తాను దృష్టి పెట్టి ఆ ఫైల్ లో కదలిక తెచ్చినట్లు తెలిపారు. రైల్వే కు సంబంధించిన కీలక అంశాలను కూడా సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. తన నిధులను ప్రణాళిక ప్రకారం కేటాయిస్తా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఉన్నా.. తాను తప్పక హాజరు అవుతానని తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉంటానని, శ్రేణులు నేరుగా వచ్చి కలవొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగా సీతారాములు, ఆళ్ల మురళి, విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు బాదావత్ రాము, చిమట నాగేశ్వరరావు, బాగం మోహన్ రావు, లొసెట్టి నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెడికల్ కళాశాలలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం

**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మితమైన మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించే ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోర్స్ కు అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమ అనంతరం నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ నూతనంగా నిర్మితమై ఉన్న మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించే ఎంబిబిఎస్ విద్యార్థులకు అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ ల్యాబ్ లకు అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆర్ఓ ప్లాంట్, ఫర్నిచర్, ల్యాబ్ పరికరాలు, లెక్చరర్ గ్యాలరీ, హాస్టల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై నివేదికలు ఇవ్వాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ ను మంత్రి .సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎపీఎం



ఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను, కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ ల్యాబ్ లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. మెడికల్ కళాశాలకు రెండు కొత్త బస్సులు వచ్చాయని డ్రైవర్లు లేని కారణంగా నిరుపయోగంగా ఉన్నాయని కళాశాల వైస్ ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎపీఎంఎస్ఐడిసి ఇంజినీర్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి ,కలెక్టర్ కు నివేదించారు.

# 20మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లభిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వయంగా అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ.. తమ ప్రభుత్వ%శీ% నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలుతో అందరికీ మేలు జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాంగో డిబి సెంటర్ ఆఫ్ ఎక్సెన్స గా యస్.బి.ఐ.టి. కి గుర్తింపు




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మాంగో డిబి తమ కళాశాల యస్.బి.ఐ.టి.ను సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ గా గుర్తించిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియచేశారు. శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన సదస్సులో సంస్థ ప్రతినిధుల నుండి సంబందిత పత్రాలను అందుకున్నట్లు వారు తెలిపారు. ఎక్సెన్సీ కేంద్రంగా గుర్తింపు పొందటం ద్వారా తమ కళాశాల విద్యార్థులకు సంస్థచే ఆధునిక కోర్సులను అందించటంతో పాటుగా ఉద్యోగ అవకాశాలకు ప్రముఖ కంపెనీలు విచ్చేసే అవకాసం ఉందని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ వారి సహకారంతో నిర్వహించిన మాంగో డిబి కోర్సులను తమ విద్యార్థులు మెరుగుగా ఉపయోగించుకోవటంతో పాటు అద్భుత ప్రతిభను కనబరచి నందుకు గాను తమ కళాశాలకు ఈ గుర్తింపు దక్కిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. డేటాబేస్ రూపురేఖలను మార్చిన మాంగో డిబి వంటి ప్రఖ్యాత సంస్థలతో అనుసంధానం కావడం తమ కళాశాల విద్యార్థులకు సదవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. రోజు రోజుకు పెరిగిపోతున్న డేటాను ఉపయోగించుకునే విధానాలపై శిక్షణ పొందటంతో ఉద్యోగ అవకాశాలలో రాణించవచ్చని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మాంగో డిబి సంస్థ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ బసవాదర్శన్, జగన్నాధన్, ఐ.సి.టి. అకాడమీ సి.ఈ.ఒ. వి. శ్రీకాంత్, తెలంగాణా హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్పషా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## - కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తుడి శ్రీనివాసరెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో సాకలి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ నాయకులు మండల సమన్వయకర్త తుడి శ్రీనివాసరెడ్డి కి తెలుపగా మృతురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం 5000/-రూపాయలు కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి , మాజీఎంపిటిసి రామచంద్ర గౌడ్ , మాజీ సర్పంచి చెన్నకేశవులు మాజీ సర్పంచ్ నారాయణ ,మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ , కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ కే జనార్ధన్ , రాయికంటి నాగన్న , రాములు గౌడ్ , భీమని పెంటన్న , శివారెడ్డి , పి బాలకృష్ణ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# "క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర" కార్యక్రమం



**సింగరాయకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా "క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర"కార్యక్రమాన్ని కొండపి నియోజకవర్గంలో 6 మండలాల్లో పండుగ వాతావరణంలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్1 ఇంచార్జ్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గౌరవనీయులు శ్రీ దామచర్ల సత్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, సనగర రాజేష్.

# గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనను ఖండించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### -విద్యార్థులు ఎవరు ఆందోళన చెందవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము

గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగినట్లు ఘటనలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై ఓ ప్రకటన ద్వారా స్పందించారు. కళాశాలలో విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్న ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. దయచేసి విద్యార్థులు అపోహలను నమ్మవద్దని, ఆధారాలు లేని విషయాలను ప్రచారం చేయవద్దంటూ ఎమ్మెల్యే రాము సూచించారు. ఎటువంటి వివక్షత లేకుండా గుడ్లవల్లేరు ఘటనపై దర్యాప్తు జరుగుతుందని. విద్యార్థినీ,విద్యార్థులెవరు ఆందోళన చెందవద్దనీ విద్యార్థి లోకానికి తాను అన్ని వేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# భాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం

### -గనులు భూగర్భ వనరులు ఆప్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





గుడ్లవల్లేరు, తెలంగాణ ముచ్చట్లు : కళాశాల యాజమాన్యంపై తమకు నమ్మకం లేదని, గత మూడు రోజులుగా ఈ సంఘటన తెలిసినప్పటికీ యాజమాన్యం నొక్కి పెడుతూ ఉందని, ఈ సంఘటన విషయమై వారు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు వుంటాయని కళాశాల యాజమాన్యం బెదిరించారని విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. తమకు ఎట్టి పరిస్థితుల్లోనైనా న్యాయం జరగాలని అంతవరకు కళాశాలకు వెళ్ళమని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు.ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గనులు భూగర్భ వనరులు ఆప్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయం చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని, బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అన్నారు ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ గాని, కళాశాల యాజమాన్యం పైన గాని క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# పి హెచ్ సి సిబ్బంది సమయపాలన పాటించాలి

### -ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ



ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి పీహెచ్సీ లో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను పరిష్కరించి విధిగా రోగులకు అందాల్సిన సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ముదినేపల్లి-2 ఏఎన్ఎం నిమ్మగడ్డ ఎలీనరాణి ఉత్తమ అవార్డు అందుకున్నందుకు ఆమెను ఎంపీపీ సత్కరించారు. పీహెచ్సీలో ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిధులు , స్థానిక ప్రజాప్రతినిధులు , దాతల సహకారంతో పిహెచ్సి అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యాధికారిని శాంతిశ్రీ , ఎంపీడీవో కార్యాలయ ఏవో రమణబాబు , సుబ్బారావు , ఏఎన్ఎంలు , ఎంఎల్ హెచ్ పిలు , సిబ్బంది పాల్గొన్నారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను వర్చువల్ విధానంలో ప్రారంభించిన మోదీ






నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలోని తీరప్రాంత మత్స్యకారుల చిరకాల కోరికను నెరవేరుస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను వర్చువల్ విధానంలో మహారాష్ట్ర లోని పాల్ఘర్ నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ , జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్ కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 288.8 కోట్ల వ్యయం తో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ ను భారత ప్రధాని జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (%ూవీమీ%) ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయిన్ లయబిలిటీ గ్రూప్ గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేసామని, ఇందులో 40% సబ్సిడీ ఉంటుందన్నారు. దీనిద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న తొమ్మిది మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అందించడానికి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రు లకు కావలి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలన్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు పోనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజకవర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు.

# గుడివాడలో వనం మనం మొక్కలు నాటిన టిడిపి నాయకులు

### -భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించేందుకే వన మహోత్సవం నిర్వహిస్తున్నాం -టిడిపి నాయకులు





గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలమురళీకృష్ణ పలువురు పెద్దలు పార్కు ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం హరితాంధ్ర కోసం అడిగేద్దాం అంటూ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బంది మరియు పార్టీ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఊరువాడ అందరూ వనమహోత్సవంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. వనం మనం కార్యక్రమం ప్రతి ఇంటి పండగల నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నేడు మనం నాటే మొక్కలు ద్వారా భావితరాలకు మంచి పర్యావరణం లభించి, వారి బంగారు భవితకు బాటలు వేసినట్లు అవుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య, జగన్ ,సయ్యద్ జబిన్,కామేపల్లి తులసి బాబు, మున్సిపల్ ఎం ఈ. విజయదుర్గ, డి ఈ ప్రవీణ్, ఏఈ తేజస్విని, పలువురు మున్సిపల్ సిబ్బంది, టిడిపి జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకాన్ని బాద్యతగా భావించాలి

### - పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉంది - ఊళ్లు కాంక్రీట్ జంగిల్‌గా మారిపోవడం చూస్తుంటే బాధేస్తోంది - ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకుని ఆదరించాలి - నేడు మనం నాటే మొక్కలే రేపు మనల్ని కాపాడుకుంటాయి - వన మహోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర






మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : రేపటి తరాలకు మనం అందించే ఏకైక ఆస్తి పర్యావరణం మాత్రమేనని, దాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని హైనీ స్కూల్లో నిర్వహించిన వన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తన చేతుల మీదుగా మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు మొక్కల నాటడం దిన చర్యలా సాగితే.. ఇప్పుడు అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. చెట్లు నరికేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతిన ప్రకృతి వైపరీత్యాలు దాపురిస్తున్నాయన్నారు.

# నెలవారీ నేర సమీక్షా సమావేశం

## కేసు నమోదు చేసినంత మాత్రాన సరిపోదు - త్వరితగతిన దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలి





తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక మహిళా యూనివర్సిటీ సావేరి సెమినార్ హాల్ నందు ఈ రోజు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., అధ్యక్షతన జరిగింది. కేసు దర్యాప్తు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై పలు సూచనలు, సలహాలు సూచించారు. న్యాయం కోసం ప్రజలు ఏ సమయంలో స్టేషన్ కు ఫిర్యాదు వచ్చినా, స్వీకరించి సమగ్రంగా విచారణ జరపాలి. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి. ప్రతి పోలీస్ వారు ముందు ఏ విభాగంలో పని చేస్తున్నామో తెలుసుకోవాలి. స్టేషన్ నందు రిపోర్ట్ అయిన కేసుల గురించి ముందుగా అవగాహన చేసుకోవాలి. దాని ప్రకారం దర్యాప్తు చేయాలి. కేసు దర్యాప్తుల్లో నాణ్యత ఉండాలి. కేసు నమోదు చేసినంత మాత్రానా సరిపోతుందని అనుకోకూడదు. భాధితులకు తగిన న్యాయం చేయాలి. కేసుల పట్ల శ్రద్ద చాలా అవసరం. మనమల్నే నమ్ముకుని, మనమే దిక్కని భాదితులు వస్తారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. ఉన్నది ఉన్నట్లుగా చేయండి, సహాయకారిగా కాకపోయినా మన వల్ల అపకారం మాత్రం జరగకూడదు. నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. మీ పాత్ర ఏమిటి? మీరు ఏమి చేయాలి అన్న దాని పై అవగాహన కలిగి ఉండాలి. కేసు దర్యాప్తు ప్రారంభించడానికి ముందు ముద్దాయి యొక్క నేర చరిత్ర గురించి తెలుసుకోవాలి. క్రిమినల్స్ కదలికలు, అలవాటుపడిన నేరస్తుల గురించిహొతెలుసుకోవడానికి %జజుచీూ% చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కేసు దర్యాప్తు ప్రారంభించడానికి ముందు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. కేసు వెనుక ఉన్న మూలాలను తెలుసుకోవాలి. అప్పుడు పురోగతి సాధించగలుగుతాం. మన వ్యక్తిత్వం మీదే కేసు దర్యాప్తు ఆధారపడి ఉంటుంది. నైపుణ్యాన్ని పెంచుకొని కేసుల్లో పురోగతి సాదించాలి. స్టేషన్ రికార్డులను సక్రమైన మార్గంలో నడపాలి. లాక్ అప్ కు మనం ఎంత ప్రాముఖ్యత ఇస్తామో స్టేషన్ విధి విధానాలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలి. స్టేషన్ కు వచ్చు వారి సమస్యలను విని పరిష్కరించి, సమాధానం తెలిపి త్వరితగతిన వారిని పంపి వేయాలి. అధికారులు అందుబాటులో ఉన్న సిబ్బందితో వీలైనంత వరకు సమయస్పూర్తితో విధులను నడిపించాలి. స్టేషన్ లోని సిబ్బందికి ఏ పని అప్పగించినా అందరూ పని చేసే విధంగా సిబ్బందిని తర్పీదు చేయాలి. తెలియనివారికి తెలియపరిచి ఒకరు లేకపోయినా విధులు నడిచే విధంగా చూడాలి. నేరాలపై అలసత్వం పనికిరాదు. సమాచారం అందిన వెంటనే స్పందించి నేరస్థలం ను పరిశీలించాలి, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవాలి. అధికారులు ప్రతిరోజు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలపై సమీక్షించాలి. నిజం కన్నా అపద్దం చాలా త్వరగా ముందుకు వెళుతుంది. నీ నడవడిక పై నీ వ్యక్తిత్వం ఆధారపడి ఉంటుంది. 100 / 112 కాల్స్ పై దృష్టి సారించాలి. కాల్స్ వచ్చిన వెంటనే స్పందించాలి. మహిళా విశ్రాంతి సముదాయాలు, హాస్టల్స్, కాలేజీల వద్ద భద్రత పెంచాలి. బేసిక్ పోలీసింగ్, విసిబుల్ పోలీసింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మత్తు పదార్థాలు సేవించు వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్. కేసు దర్యాప్తుల్లో నాణ్యత ఉండాలని స్టేషన్ కు వచ్చు ప్రజలు, భాదితులు పట్ల స్నేహభావంతో మాట్లాడాలని, సహనం చాలా అవసరం మన మాట తీరులోనే సగం కేసు పూర్తి అవుతుందని తెలిపారు. ప్రతి కేసులో ఏదో ఒక చిన్న ఆధారం ఉంటుంది. అదే మనకు ఆయుధం. చిన్న ఆధారం ఉంటే చాలు ఎంతటి కేసునైనా చేధించవచ్చు. ఎవరినీ అనవసరంగా స్టేషన్ కు పిలిపించకూడదు. ఒకవేళ వచ్చిన త్వరగా మాట్లాడి సమస్యలుంటే పరిష్కరించి పంపివేయాలి. బేసిక్ పోలీసింగ్ చాలా అవసరం. రాబోవు కాలంలో వినాయక చవితి పండుగ ఉత్సవాలు, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, జాతర లు మొదలగునవి వస్తుంది. వాటిపై ముందస్తు జాగ్రత్తగా ఇప్పటి నుండే తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నేర సమీక్ష సమావేశంలో విచారణలో ఉన్న కేసులను మరియు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో హొఉన్న ఫిర్యాదులను పరిశీలించి, వాటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలి. కేసులలో ముద్దాయిలపైహొవెంటనే షీట్స్ తెరిచి, ప్రత్యేక నిఘా ఉంచాలి. స్టేషన్ పరిధిలో ఎక్కువ నేరములకు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై హిస్టరీ షీట్ ఓపెన్ చేయాలనీ, రౌడీ షీటర్లపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలి. కేడీలు, డి.సి.లు, బి.సి.లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి ప్రతి వారం యస్.పి కార్యాలయానికి నివేదిక మరియు వారి నమోదు పట్టిక పంపాలని సూచించారు. తరచూ దొంగతనాలు జరిగే లేదా గంజాయి దొరికే హాట్ స్పాట్ ప్రాంతాలలో తగిన బీట్లు, పికెట్స్, లర్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరువుగా బీట్ చెక్ చేసుకుని సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, అలాగే దొంగతనాలను అరికట్టాలి. పోలీసు స్టేషన్ కు వచ్చు ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి తగిన న్యాయం చేయాలనీ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిబ్బంది మరియు అధికారులు సిద్ధంగా ఉండాలని, మిస్సింగ్ కేసులు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకోవాలి. పరిష్కరించే వీలైన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఇతర జిల్లాల అధికారులతో మాట్లాడి సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి సబ్ డివిజన్ పరిధిలో అనుభవం ఉన్న క్రైమ్ పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి హాట్ స్పాట్ ల వద్ద రాత్రి పగలు మాటు వేసి నేరస్తులను అదుపు చేయాల్సిన బాధ్యత సంబంధిత ఎస్డిపిఓలదే. ఎస్డిపిఓలు వారంలో ఒకరోజు తమ సబ్ డివిజన్ పరిధిలోని ఏదైనా ఒక కళాశాల/ పాఠశాల ను సందర్శించి, విద్యార్థులతో కలిసి సైబర్ క్రైమ్, మహిళా సంబంధిత నేరాలు, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ వంటి విషయాలపై ర్యాలీ నిర్వహించి, అవగాహన సదస్సులు నిర్వహించాలి. ప్రతి పాఠశాల,హొకళాశాల లో స్థానిక ఎస్.హెచ్.ఓ మొబైల్ నెంబర్, డైల్ 100/112, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 1091 ల వివరాలు నోటీసు బోర్డులో ఉండాలి. జిల్లావ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక ప్రత్యేక పబ్లిక్ సేఫ్టీ టీం ఏర్పాటు చేసి, వారిహొద్వారా ప్రజలను చైతన్యపరిచి అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు, హాస్టల్, రెస్టారెంట్లు, పాఠశాల, కళాశాలలు వంటి ముఖ్యమైన ప్రదేశాల యందు వారిచేత సీసీ కెమెరాలను ఇన్స్టాల్ చేయించాలి, వాటిని మైంటైన్ చేసే లాగా చర్యలుహొతీసుకోవాలి.

# జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలి

## - అటవీ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి
## - ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి : చిత్తూరు ఎం పి
## - విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలి : నగర మేయర్





చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు : భూమి పై ప్రతి జీవి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వృక్ష సంపద పై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, అడవులను సంరక్షించుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. వనమహోత్సవం సందర్భంగా శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపి ముఖ్య అథితిగా విచ్చేసి నగర మేయర్ అముదతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విద్యార్థులు అటవీ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వృక్ష సంపదకూడా పెరగాలని తెలిపారు. వృక్ష సంపదను పెంపొందించుకోవడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవచ్చునని, చిన్న క్రిమి నుండి మానవ జాతి వరకు అందరూ వృక్ష సంపద పై ఆధారపడి ఉన్నారన్నారు. జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలని సూచించారు. వృక్షాలు గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకుని మానవాళికి అవసరమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తుందని, వర్షాలకు మూలాధారమని, భూ తాపాన్ని తగ్గించడంలో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకున్నప్పుడే మనిషి జీవన ప్రమాణాలు బాగుంటాయన్నారు. అడవులను నరికి వేయడం ద్వారా ప్రమాదాలను మనవే కొని తెచ్చుకుంటున్నామన్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించి మొక్కలను నాటడం జరుగుతున్నదన్నారు.అడవులు రోజురోజుకు కుచించుక పోతున్నాయని, పచ్చదనం కను మరుగవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం పచ్చగా ఉండాలని, ప్రకృతిని పరిరక్షించుకోవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని, చెట్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సోమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో జిల్లా స్థాయి వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణ



కుప్పం,తెలంగాణ ముచ్చట్లు : అడవులు, నదుల ద్వారా ప్రాణుల మనుగడ కొనసాగుతుందని, అడవుల సంరక్షణ బాధ్యత అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గం నడిమూరులో జరిగిన జిల్లా స్థాయి వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ తో పాటు ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్, కడ పి డి వికాస్ మర్మత్, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో జిల్లా స్థాయి వన మహోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. కుప్పం నియోజకవర్గం పరిధిలో దాదాపు 38 శాతం అటవీ ప్రాంతం ఉందని, అడవులు ఉండడం వలన భూగర్భ జలవనరులు పెరుగుతాయన్నారు. తద్వారా నియోజకవర్గంలో మామిడి, టమోటా, పూల మొక్కలు పెంపకం జరుగుతున్నదన్నారు. సాధారణంగా అడవులు ఉన్న ప్రాంతాలలో నదులు ప్రవహిస్తుంటాయని, అడవులు, నదుల ద్వారా ప్రాణుల మనుగడ కొనసాగుతుందన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలు చెట్ల పెంపకం పై మక్కువ చూపాలని, అడవులను రక్షించుకోవాలన్నారు. ఎం ఎల్ సి మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని మతాలకతీతంగా జరుపుకోవలసిన పండుగలా భావిస్తున్నానని, అందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతున్నానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి అంశంలో దూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారని, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలం అని నమ్మిన వ్యక్తి అని అన్నారు. ముఖ్యమంత్రి గతంలో శ్రమధానం, జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వ సహకారంతో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అద్భుతమైన మార్పులు తీసుకు వచ్చారన్నారు. అదే స్ఫూర్తిని అందరూ కొనసాగించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా రూపుదిద్దే దిశగా అడుగులు వేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్కను నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఎం జి ఎన్ ఆర్ ఈ జి కింద మొక్కలు నాటించడం ద్వారా మరింత అద్భుతమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. వెలకట్టలేని ప్రాణవాయువును అందిస్తున్నవి చెట్లు అని వాటిని నాటడంతో పాటు సంరక్షించుకోవాలన్నారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందన్నారు. నర్సరీల ద్వారా ఉచితంగా మొక్కలను సరఫరా చేయాలని డిఎఫ్ఓ ను కోరారు. కోతుల బెడద ఎక్కువగా ఉందని, పొలాలను నాశనం చేస్తున్నాయని, అడవులలోనే మంకీ హాస్టల్ వంటివి ఏర్పాటు చేసి కట్టడి చేయాలని కోరారు. అటవీ ప్రాంతాలలో మనోహరమైన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని ఎకో టూరిజం నం పెంపొందించడం ద్వారా అటవీ శాఖకు, ప్రజలకు ఆదాయం చేకూరుతుందన్నారు. కడ పిడి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్య మంత్రి 17 రకాల సెక్టార్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో సంక్షేమం, అభివృద్ధి అంశాలతో పాటు అటవీ పరిరక్షణను ఒక అంశంగా చేర్చారన్నారు. అడవుల వల్లనే మానవాళి మనుగడ ఉందని ముఖ్యమంత్రి బలంగా నమ్మి, అటవీ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ననియాల ఎకో టూరిజం చాలా అద్భుతంగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో అభివృద్ధి చేసి టూరిజం ను అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో అడవుల పరిరక్షణకు, మొక్కల పెంపకంకు కడ తరఫున కృషి చేస్తానన్నారు. డిఎఫ్ఓ మాట్లాడుతూ వన మహోత్సవం ను ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటున్నామని, 1950 సం.లో అప్పటి కేంద్ర మంత్రి మున్షి ప్రారంభించారన్నారు. వన మహోత్సవం అంటే వనాల పండుగ అని, ప్రతి ఒక్కరూ అడవుల పరిరక్షణ, మొక్కలు నాటడంలో మమేకమై ఒక ప్రజా ఉద్యమం ఈ పండుగను జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వన మహోత్సవం నిర్వహించుకోవడం ఒక శుభ సూచకమని, ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలో దాదాపు ఒక కోటి మొక్కలు నాటేలా ప్రతిజ్ఞ బూనామని, ఇందులో మన జిల్లాలో 5 లక్షల మొక్కలు నాటవలసి ఉందని తెలిపారు.

మొక్కలు నాటడం, అడవుల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రకృతిని కాపాడడం లో అటవీ శాఖ పునరంకితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# శ్రీశైలం శాశ్వత అన్నదాన పథకానికి లక్ష విరాళం



శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : నేను భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులు, భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116/-లను శ్రీ వెంకట మోహన్ రావు, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి





దుత్తలూరు, తెలంగాణ ముచ్చట్లు : సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ప్రతి మనిషి ఒక మొక్కను దత్తత తీసుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు తెలిపారు. స్థానిక దుత్తలూరు ఆదర్శ పాఠశాలఆవరణంలో శుక్రవారం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు అలాగే ప్రతి విద్యార్థి చెట్లను పెంచే మార్గంలోనే నడవాలని చెట్లని పెంచు పర్యవరాన్ని రక్షించు అనే నేను నినాదంతో మీరు ఈరోజు నాటిన మొక్కలు రేపటి తరానికి భావితరాల పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడి అలాగే సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో చల్లని వాతావరణంతో ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సైమన్ రావు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ దుత్తలూరు డిఆర్ఓ శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది పాఠశాల సిబ్బంది నాయకులు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇసుక స్టాక్ యార్డ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టండి

## - ఇసుక సరఫరాలలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం.. - యార్డ్‌లలో టోకెన్లు లేని వాహనాలను గుర్తిస్తే సీజ్ చేయండి - కీసర స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్ సస్పెన్షన్.. జెసిబి కాంట్రాక్ట్ రద్దు..- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : ఇసుక సరఫరా విధానంలో అత్యంత పారదర్శకతను పాటించాలని స్టాక్ యార్డ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టాలని ఎటువంటి అవకతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, టోకెన్లు లేని వాహనాలు స్టాక్ యార్డ్‌లలో గుర్తిస్తే తక్షణమే స్వాదీనం చేసుకుని స్టాక్ యార్డ్ ఇన్‌చార్జులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇసుక సరఫరాపై రాష్ట్ర గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటించడంతో పాటు ఇసుక సరఫరా పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. కీసర, మ్లొగులూరు, చెవిటికల్లు, అనుమంచిపల్లి, పోలంపల్లి స్టాక్ పాయింట్ నుండి చేస్తున్న ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, ఇంటెలిజెన్స్, మైనింగ్ అధికారులు పూర్తి పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ యార్డ్‌ల వద్ద అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై వాస్తవాలను పరిశీలించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారుల నివేదికల ఆధారంగా కీసర, మ్లొగులూరు స్టాక్ పాయింట్ ఇన్‌చార్జులను తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు ఆయా స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్ చేస్తున్న జెసిబి మిషన్లకు సంబంధించిన కాంట్రాక్ట్‌ను రద్దు చేసి వారిని తొలగించాలన్నారు. స్టాక్ యార్డ్‌లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు అన్‌లైన్‌లో ఉంచాలన్నారు. వెబ్‌సైట్లో రిజిస్టర్ అయిన వాహనాలకు మాత్రమే బుకింగ్ చేయాలని, ఇన్‌వాయిస్ లేని వాహనాలను స్టాక్‌పాయింట్ల వద్దకు అనుమతించవద్దని, టోకెన్లు లేకుండా ఇసుక నింపుతున్న వాహనాలను గుర్తిస్తే స్వాదీనం చేసుకుని చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్లలో ఎటువంటి ఆనధికార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారిన్కెన ఉపేక్షించేది లేదన్నారు.

# మొక్కలు నాటాలి కాలుష్యాన్ని నిర్మూలించాలి

## వన మహోత్సవంలో కలెక్టరేట్లో మొక్కలు నాటిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి





ఏలూరు,తెలంగాణ ముచ్చట్లు : మొక్కలు నాటాలి కాలుష్యాన్ని నిర్మూలిం చాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి తెలిపారు.

శుక్రవారం వన మహోత్సవములో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ పి. దా త్రి రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షణకు మొక్కలు పెంచడం ఎంతో అవసరం అని తెలిపారు ప్రస్తుత సమాజంలో కాలుష్యం పెరిగిపోయిందని చెట్లను నాటడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని చెప్పారు, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా చెట్లను నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30వ తేదీన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఒక్క రోజులోనే జిల్లాలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే ఈరోజు కలెక్టరేట్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జిల్లాలో 547 పంచాయతీలో పరిధిలో రెండు వందలు మొక్కలు చొప్పున నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలను, స్కూల్స్, కాలేజీలోనూ, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి హాస్టల్స్ వద్ద తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిని డి. పుష్పమణి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, పరిపాలన విభాగం సూపర్డెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత పర్యావరణం అందించాలనే లక్ష్యంతో వనమహోత్సవ కార్యక్రమం

## - మొక్కలు నాటే కార్యక్రమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి
## - రాష్ట్రంలో కోటి మొక్కలు నాటడం టార్గెట్
## - రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి





ఏలూరు, తెలంగాణ ముచ్చట్లు : కాలుష్య రహిత పర్యావరణం అందించాలనే ఉన్నత లక్ష్యంతో పచ్చదనం పెంపుకోసం ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఏలూరు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం లో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా శాసన సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ మన భవిష్యత్ బాగుండాలి భావితరాలకు చక్కటి పర్యావరణ అందించాలనే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. మారుతున్న జీవన ప్రమాణాలతో పర్యావరణ కలుషితమవుతుందని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటడం టార్గెట్ గా పెట్టుకుని ముందుకు వెళ్లుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొక్కలు పెంపకానికి అడవులు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో పెద్ద పెద్ద వృక్షాలు నరికి వేశారని తెలిపారు. 2019 ముందు ఉపాధిహామీ పథకం కింద మొక్కలు పెంపకానికి ప్రాధాన్యతనిచ్చిందని చెప్పారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వున్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఎఫ్ఓ రవీంద్రధామ, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ముప్పిడి వెంకటేశ్వరరావు, అరిమిల్లి రాధాకృష్ణా, ధర్మరాజు పత్సమట్ల, చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 31 -08- 2024



# సినిమా న్యూస్

# వనపర్తి ఆలయంలో సిద్ధార్థ్- అదితీరావ్ పెళ్లి




లవ్ బర్డ్స్ అదితి రావ్ హైదరీ - సిద్ధార్థ్ 2021లో డేటింగ్ ప్రారంభించినప్పటి నుండి నిరంతరం వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో వనపర్తి సమీపంలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ జంట నిశ్చితార్థం చేసుకోవడం ద్వారా తమ బంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లారు. ఈ వేడుక గురించి ఇన్‌స్టాలో అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రత్యేక క్షణాన్ని అభిమానులతో షేర్ చేసుకున్నారు. ప్రఖ్యాత వోగ్ ఇండియాకు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో.. అదితి రావ్ తన ప్రియుడు సిద్ధార్థ్ ప్రతిపాదన వెనుక ఉన్న హార్ట్ టచింగ్ స్టోరీని వెల్లడించింది. సిద్ధార్థ్ మోకాళ్లపై కూచుని నాకు ప్రపోజ్ చేసాడు అని అదితీ తెలిపింది. దివంగత అమ్మమ్మ ప్రారంభించిన పాఠశాలలో ఈ అనుభవం, ఘాఢమైన సెంటిమెంట్ తనను కదిలించింది. అమ్మమ్మ ఆశీస్సులు దక్కాలనే అతడు నాకు అలా ప్రపోజ్ చేసాడని అదితీ మురిసిపోతూ చెప్పింది. కొన్నేళ్ల క్రితం మరణించిన అమ్మమ్మకు నేను అత్యంత సన్నిహితురాలిని. అమ్మమ్మ హైదరాబాద్‌లో పాఠశాలను ప్రారంభించింది. ఒక రోజు సిద్ధార్థ్ నేను ఎంత సన్నిహితంగా ఉన్నానో తెలుసుకుని, అతడిని చూడాలి అని అడిగింది%--% అని అదితీ చెప్పింది. అతడు ఇదే చోట మోకాలిపై కూచుని ప్రపోజ్ చేసాడు అని అదితీ తెలిపింది. ప్రపోజ్ చేయడంలో సిద్ధార్థ్ ఛమత్కారం తనను విస్మయపరిచిందని అదితీ తెలిపింది. ఈ చారిత్రాత్మక దేవాలయంలో సిద్ధార్థ్ ని పెళ్లి చేసుకుంటానని, త్వరలోనే ముహూర్తం ఫిక్స్ అయ్యాక తెలియజేస్తానని కూడా అదితీ కన్ఫామ్ చేసింది. రెండు రాజ వంశాలకు చెందిన రాకుమారి: అదితీరావ్ హైదరీ రాజవంశీకురాలు. ఒకటి కాదు.. రెండు రాజ వంశాలకు చెందిన రాకుమారి. ఆమె హైదరాబాద్‌లో ఎహసాన్ హైదరీ- విద్యారావు దంపతులకు జన్మించింది. వలస పాలనలో హైదరాబాద్ మాజీ ప్రధాని అక్బర్ హైదరీ మునిమనవరాలు. ఆమె తాత రాజా జె రామేశ్వర్ రావు వనపర్తి కుటుంబానికి చెందిన రాజా. ఎట్టకేలకు అదితి రావ్ హైదరీ- సిద్ధార్థ్ పెళ్లి వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. తెలంగాణలోని వనపర్తిలో 400 ఏళ్ల నాటి ఆలయంలోనే తమ పెళ్లి వేడుక జరగనుందని, ఇది తన కుటుంబానికి ప్రత్యేక సెంటిమెంటుగా ఉంటుందని అదితి తెలిపారు. ఈ ఏడాది చివర్లో ఈ జంట పెళ్లి పీటలు ఎక్కే అవకాశం ఉంది. 2021లో ప్రేమ కథ మొదలు: అజయ్ భూపతి తెరకెక్కించిన మహాసముద్రం-(2021) సినిమా సెట్స్‌లో సిద్ధార్థ్ - అదితి మొదటిసారి కలుసుకున్నారు. అదితి.. సిద్ధార్థ్ ఇద్దరికీ ఇది రెండో పెళ్లి. అదితీ గతంలో నటుడు సత్యదీప్ మిశ్రాను పెళ్లాడారు. ఈ జంట 2009 -2013 వరకు కలిసి ఉన్నారు. అటుపై ఈ బంధం ముగిసింది. అలాగే సిద్ధార్థ్ గతంలో మేఘనాను పెళ్లాడారు. ఈ జంట 2007లో విడాకులు తీసుకున్నారు.




# ఎల్లో బ్లౌజ్‌తో బోల్డ్ మలైకా అరోరా



మలైకా అరోరా కచ్చితంగా నేటితరానికి పోటీనిస్తున్న మేటి ఫ్యాషనిస్టా అనడంలో ఎలాంటి సందేహం లేదు. మలైకా ఎంపికలు ప్రతిసారీ సోషల్ మీడియాలలో చర్చగా మారుతున్నాయి. తాజాగా మలైకా పసుపు రంగు డిజైనర్ బ్లౌజ్ పరికిణీలో మతులు చెడగొట్టింది. అందుకు సంబంధించిన ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. మలైకా అరోరా ఇటీవల ముంబైలో జరిగిన ఒక బ్యూటీ ఈవెంట్‌లో బోల్డ్ -వైబ్రెంట్ ఎల్లో కో-ఆర్డ్ సెట్ దుస్తులను ధరించి ఇతరులతో పోటీపడింది. ప్రత్యేకంగా తనకోసమే డిజైన్ చేసిన డ్రమాటిక్ ఫుల్ లెంగ్త్ స్కర్ట్ లో మలైకా ఎంతో ప్రత్యేకంగా కనిపించింది. తెలతెల్లని ముత్యాలు, ఆకుపచ్చ రత్నాలతో అలంకరించిన అందమైన స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, మ్యాచింగ్ చెవిపోగులతో స్టైల్ ఐకాన్ ని తలపించింది. ఈవెంట్ నుండి ఒక వైరల్ వీడియోలో మలైకా తన స్కర్ట్‌ను సరిచేసుకోవడం, కెమెరాలకు అందంగా పోజులిస్తూ కనిపించింది. మలైకా డ్యాషింగ్ అప్పియరెన్స్ అహూతులను కట్టి పడేసింది. ఈవెంట్లో కళ్లన్నీ ఈ అందంపైనే..! ప్రస్తుతం ఈ ఎల్లో లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారింది.యాభై వయసులో మలైకా ఆత్మవిశ్వాసం నేటితరానికి స్ఫూర్తి. మలైకా డ్రెస్సింగ్ సెన్స్ .. ఫ్యాషన్ సెన్స్.. లుక్ డిజైన్ ఇలా ప్రతిదీ యువతరం అనుకరించేదే. ఇప్పుడు మలైకా స్టైల్ స్టేట్ మెంట్ యూత్ లోకి వేగంగా దూసుకెళుతోంది. ఇటీవల మలైకా అందచందాలకు ఫిదా అయిన ఒక అభిమాని %-%హాటెస్ట్ 51 మహిళ%-% అని ప్రశంసలు కురిపించాడు. మలైకా ఇటీవల బుల్లితెర రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. మరోవైపు వాణిజ్య ప్రకటనల్లో నటిస్తూ భారీగా ఆర్జిస్తోంది. త్వరలోనే తన కుమారుడిని వెండితెర హీరోగా పరిచయం చేసేందుకు ప్రణాళికల్లో ఉంది.

# అల్లు అర్జున్ చేతికి మహేష్ బ్రాండ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా అదిరిపోయే ఇమేజ్ తో దూసుకుపోతున్నాడు. దేశ వ్యాప్తంగా బన్నీకి ఫ్యాన్ బేస్ పెరిగింది. దీంతో అతని నుంచి రాబోయే పుష్ప 2పైన భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా పుష్ప 2 చిత్రం ఉంది. డిసెంబర్ 6న వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకి రానున్న పుష్ప 2 చిత్రం కచ్చితంగా భారీ సక్సెస్ అవుతుందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ లైనప్ లో త్రివిక్రమ్ శ్రీనివాస్, అట్లీ, సందీప్ రెడ్డి వంగా లాంటి స్టార్ డైరెక్టర్స్ ఉన్నారు. సందీప్ రెడ్డి వంగాతో సినిమాకి నాలుగేళ్ల సమయం పట్టే ఛాన్స్ ఉంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ లేదంటే అట్లీలలో ఒకరితో నెక్స్ట్ ప్రాజెక్ట్ చేసే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఎవ్వరూ ఊహించని కాంబినేషన్ ఇప్పుడు సెట్ అయ్యింది. డైరెక్టర్ క్రిష్ తో అల్లు అర్జున్ వర్క్ చేయడానికి సిద్ధం అవుతున్నాడంట. క్రిష్ దర్శకత్వంలో బన్నీ వేదం సినిమాలో నటించారు. ఈ చిత్రంలో అల్లు అర్జున్ చేసిన కేబుల్ రాజు క్యారెక్టర్ ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యింది.

# రచ్చ లేపిన ప్రియాంక చోప్రా




ఇటీవలే తన సోదరుడి నిశ్చితార్థ వేడుక కోసం ప్రియాంక చోప్రా భారతదేశానికి విచ్చేసిన సంగతి తెలిసిందే. నీలం ఉపాధ్యాయతో తన తమ్ముడు సిద్ధార్థ్ చోప్రా నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే జంటను ధీవించారు. తన దివంగత తండ్రి జన్మదినోత్సవం వేడుకలతో పాటు.. ఈ నిశ్చితార్థాన్ని కూడా పీసీ ఏకకాలంలో కవర్ చేసింది. ప్రియాంక తన తదుపరి మరాఠీ ప్రొడక్షన్ %-%పానీ%-% ప్రమోషనల్ ఈవెంట్‌కు కూడా హాజరయ్యారు. తదుపరి %-%ది బ్లఫ్ అండ్ హెడ్స్ ఆఫ్ స్టేట్%-%లో పీసీ కనిపించనుంది. నటిగా మళ్లీ బిజీ కానుంది. ఇంతలోనే పీసీ పాపులర్ వోగ్ మ్యాగజైన్ కవర్ సూట్ పై మెరిసింది. వోగ్ కోసం కొత్త ఫోటోషూట్‌లో పీసీ ఎంతో ఎనర్జిటిక్ గా కనిపించింది. ఈసారి రకరకాల డిజైనర్ దుస్తుల్లో పీసీ ఎంతో వైబ్రేంట్ గా కనిపించింది. వైట్ అండ్ బ్లాక్ కాంబినేషన్ డిజైనర్ దుస్తుల్లో పీసీ ఎంతో డ్యాషింగ్ గా కనిపించింది. ప్రియాంక తన వోగ్ ఫోటోషూట్ నుండి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. ఈ ఫోటోషూట్ లోని మొదటి ఫోటోలో, పీసీ అపారదర్శక వైట్ టాప్ ధరించింది.. కెమెరాకు దూరంగా నిరాడంబరమైన యువరాణిలా కనిపించింది. తదుపరి లెఫ్ట్ ఫేసింగ్ క్లోజ్-అప్ షాట్ లో కనిపించగా, మూడవ ఫోటోలో పీసీ ఒక గోడకు ఎదురుగా కనిపించింది. ఎర్రటి తెరలు అక్కడ వేలాడుతూ కనిపించాయి. పీసీ తెల్లటి చొక్కా, నల్లటి స్కర్ట్ తో యూనిక్ గా కనిపించింది. పీసీ ఒక ప్రత్యేకమైన కాషాయ రంగు డిజైనర్ డ్రెస్ లోను ఎంతో అందంగా కనిపించిన ఫోటో కూడా వైరల్ గా మారుతోంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com